ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 06.05.2025 సమయం:1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రానికి సౌర పంపు సెట్లను పెద్ద సంఖ్యలో కేటాయించాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.
2. ఓబుళాపురం మైనింగ్ కేసులో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తుది తీర్పు ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులను దోషులుగా ప్రకటించినట్లు అధికారులు తెలిపారు.
3. డ్రగ్స్ రహిత తెలంగాణగా రాష్ట్రాన్ని రూపొందించడానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య చెప్పారు.
4. యుద్ధ అత్యవసర సమయంలో ప్రజల రక్షణ సంసిద్ధతను సమీక్షించడానికి మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ చేసిన సూచనల మేరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రేపు మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు.

ఉపముఖ్యమంత్రి-విద్యుత్

రాష్ట్రానికి సౌర పంపు సెట్లను పెద్ద సంఖ్యలో కేటాయించాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నూతన, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ఈ మేరకు వినతి పత్రాన్ని ఈ రోజు డిల్లీలో అందజేశారు. వ్యవసాయరంగాన్ని బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు సహకారం అందించాలనీ, కుసుం-ఎ (KUSUM-A) పథకం కింద రాష్ట్రానికి మరిన్ని కేటాయింపులు ఇవ్వాలని కూడా విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సాగు రంగానికి నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పునరుత్పాదక ఇంధన రంగాన్ని బలోపేతం చేసేందుకు కార్యాచరణను అమలుచేస్తున్నట్లు వివరించారు. PM KUSUM పథకంలో A కంపోనెంట్ కింద 500 కిలో వాట్ల నుంచి 2 మెగా వాట్ల సామర్థ్యం ఉన్న 4 వేల మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు చేయాలని కోరారు. పునరుత్పాదక ఇందన రంగంలో రాష్ట్ర ప్రగతిని దృష్టిలో వుంచుకుని ఈకేటాయింపులు చేయాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. PM KUSUM పథకంలో B కంపోనెంట్ కింద లక్ష సౌర పంపు సెట్లు కేటాయించాలని కూడా కోరారు. ముఖ్యంగా గిరిజనుల సాగు భూముల్లో విద్యుత్ లైన్ల ఏర్పాటుకు అటవీ చట్టాలు ఆటంకంగా వున్నందున ఈ దిశగా కేంద్రం సహకరించాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. PM KUSUM పథకంలో C కంపోనెంట్ కింద 2 లక్షల పంపు సెట్ల కేటాయించాలని కోరారు.

MSL

బండి సంజయ్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సమంజసంగా లేవని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేనని ముఖ్యమంత్రి తేల్చేశారని విమర్శించారు. వృద్ధాప్య పింఛన్, నిరుద్యోగ భృతి మొదలైన హామీలను ప్రభుత్వం నెరవేర్చదని స్పష్టమైనట్టు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని పట్టుకుని తెలంగాణ ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు

చేస్తానని గతంలో హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ ఇప్పుడేం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సీఎం వ్యాఖ్యలపై మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో భయం పట్టుకుందన్నారు. ప్రజలతో కలిసి రేపటి నుండి మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని ఆయన పేర్కొన్నారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

OBULAPURAM

ఓబులాపురం మైనింగ్ కుంభకోణం కేసులో ప్రధాన నిందితులను హైదరాబాద్ లోని CBI ప్రత్యేక కోర్టు దోషులుగా ఖరారు చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితులకు శిక్ష ఖరారు చేసింది. A1 గా ఉన్న శ్రీనివాస్ రెడ్డి, A2 గాలి జనార్దన్ రెడ్డి, A3 రాజ గోపాల్, A4 ఓబులాపురం మైనింగ్ కంపెనీ లని దర్యాప్తు సంస్థతో పాటు మరో నిందితునికి శిక్ష ఖరారు చేసింది. కాగా లిఖిత పూర్వక ఆదేశాలు జారీ కావలసి ఉంది.

ఎమ్.ఎస్.ఎల్

సందీప్ శాండిల్య

డ్రగ్స్, కల్తీ కల్లురహిత తెలంగాణగా రాష్ట్రాన్ని రూపొందించడానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య చెప్పారు. రాష్ట్రంలో కల్తీ కల్లు ప్రభావం ఎక్కువగా ఉన్న నిజామాబాద్, కామారెడ్డి, జిల్లాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో – ముఖ్యంగా యువతలో అవగాహన కలిగించేందుకు ప్రత్యేకశిబిరాలు నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఈరోజు సుమారు 90గ్రామాల్లో అవగాహన శిబిరాలను నిర్వహించడానికి అధికారులు, సిబ్బందితో కూడిన 26 వాహనాలను ఆయన లాంచనంగా హైదరాబాదులోని కమాండ్ కంట్రోల్ కేంద్రం నుండి ప్రారంభించారు. డైజోఫాం, ఆల్ప్రా జోలం వంటి వాటితో కల్లును కల్తీ చేసి, ప్రజల జీవితాలతో కొందరు ఆడుకుంటున్నారని, దీనికి ముగింపు పలికేందుకు కట్టుబడి ఉన్నామని సందీప్ శాండిల్య చెప్పారు. 1908 నెంబరుకు ఫోన్ చేసి, కల్తీ కల్లు, డ్రగ్స్ విషయాలపై సమాచారాన్ని తమకు అందించాలని ఆయన కోరారు. యాంటీ డ్రగ్స్ ప్రచారం, కల్తీ కల్లువ్యతిరేక ప్రచారంలో యువతను భాగస్వామ్యం చేసి, కల్తీ కల్లును , డ్రగ్స్ ను అరికడతామని ఆయన పేర్కొన్నారు.

ఇప్పటివరకు 200 కోట్ల రూపాయల విలుపైన కల్తీ కల్లును సీజ్ చేసినట్టు ఆయన వెల్లడించారు.

MSL

మావోయిస్టులు

ఈ ఏడాది కాలంలో 227 మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోయినట్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చెప్పారు. ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఎదుట నిషేధిత సిపిఐ ఎమ్ఎల్ పార్టీకి చెందిన 14 మంది మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోయారు. లొంగిపోయిన 11 మంది పురుషులు, ముగ్గురు మహిళలకు తక్షణ ఆర్థిక సాయం కింద 25 వేల రూపాయల చెక్కును ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం హేమచంద్రాపురం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఆదివాసి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు.. జిల్లా పోలీసులు, 81, 141 బెటాలియన్ల CRPF బృందాలు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టులకు తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని నక్సలిజాన్ని వదిలి పెట్టి స్వచ్ఛందంగా మావోయిస్టులు లొంగిపోతున్నట్టు చెప్పారు.

(సౌండ్ బైట్)

పిటిసి భద్రాద్రి కొత్తగూడెం

BREAK

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

మాక్ డ్రిల్

యుద్ధ అత్యవసర సమయంలో ప్రజల రక్షణ సంసిద్ధతను సమీక్షించడానికి రేపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలను కోరింది. వైమానిక దాడి హెచ్చరిక సైరన్ ల అమలు, శత్రు దాడి జరిగినప్పుడు తమను తాము రక్షించుకోవడానికి రక్షణ అంశాలపై ప్రజలు, విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం వంటివి ఈ చర్యలలో ఉన్నాయని మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి.

ఎస్.ఎస్.డి

హైదరాబాద్ మాక్ డ్రిల్

కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు దేశ వ్యాప్తంగా రేపు జరిగే మాక్ డ్రిల్ లో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో రక్షణ శాఖ నిర్వహణలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయి. జంట నగరాల్లో సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డిఆర్.డిఓ, మౌలాలి ఎన్.ఎఫ్.సి ప్రాంతాల్లో మాక్ డ్రిల్ జరుగుతుంది. అత్యవసర సమయంలో ప్రజలు నిర్వహించాల్సిన బాధ్యతలపై అవగాహన కోసం కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు దేశ వ్యాప్తంగా రేపు జరుగుతోన్న మాక్ డ్రిల్ లో స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో ప్రజలు భాగస్వాములు కావాలని విశ్వహిందూ పరిషత్ కోరింది. యావత్ పౌర సమాజం ఎక్కడికక్కడ భాగమై ఈ శిక్షణ తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి డా.రావినూతల శశిధర్ ఒక ప్రకటనలో కోరారు. ప్రజలు సంపూర్ణ శిక్షణ పొంది అత్యవసర పరిస్థితులలో సమాజానికి రక్షణగా నిలిచేవిధంగా సిద్ధంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

పిఎన్

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు

కొమరం భీం అసిఫాబాద్ జిల్లాలోని కెరమెరి మండలం సావర్ ఖేడా పాఠశాల అభివృద్ధి కోసం 15 సంవత్సరాల నుండి కృషి చేస్తు 2021 లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ప్రధానోపాధ్యాయుడు కడార్ల రంగయ్యకు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో జరుగుతున్న సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మూడు ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయగా ఆసిఫాబాద్

జిల్లాలోని సావర్ ఖేడ ఎంపిక కావడంతో అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధితోపాటు, గ్రామంలో బాల్య వివాహాల నివారణకు, మద్యపాన నిషేధానికి, విద్యార్థుల అభివృద్ధికి తీసుకువచ్చిన మార్పులను వివరించారు.

(సౌండ్ బైట్)

పిటిసి కొమరం భీం అసిఫాబాద్

అంగన్ వాడి

అంగన్వాడి హెల్పర్లుగా ఉన్న 3989 మందిని అంగన్వాడి టీచర్లుగా పరిగణిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఎమ్.ఎస్.ఎల్

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.